ప్రజాశక్తి

గురువారం 20 నవంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

స్వామిత్వ పూర్తయ్యేదెప్పుడో..?

ప్రాపర్టీ కార్డుల కోసం భూ యజమానుల ఎదురుచూపులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గ్రామ పంచాయతీల్లో వ్యక్తిగత, ప్రభుత్వ ఆస్తుల చిక్కుముడిని విప్పేందుకు చేపట్టిన స్వమిత్వ పథకం సర్వే నత్తనడకన సాగుతోంది. జిల్లాల్లో ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో సర్వే సాగడం లేదు. 2025 జనవరి నుంచి అక్టోబర్ నెలాఖరు వరకు రెండు దశల్లో 293 గ్రామ పంచాయతీల్లో సర్వే పూర్తి చేసి ప్రాపర్టీ కార్డులు అందించాలని పెట్టుకున్న లక్ష్యం కాగితాలకే పరిమితమయింది. పది నెలల్లో ఒక్కరికి ప్రాపర్టీ కార్డు మంజూరవ్వకపోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తుంది.

జిల్లాలో మొత్తం 502 రెవెన్యూ గ్రామాలు, 497 గ్రామ పంచాయతీలున్నాయి. గ్రామాల్లోని వ్యవసాయ భూములకు ప్రభుత్వం రీ సర్వే నిర్వహిస్తోంది. దీనిలో భాగంగానే స్వమిత్వ పథకంలో సర్వే నిర్వహించి గ్రామ కంఠాల్లో ఇళ్లు, ఇళ్ల స్థలాలపై యాజమాన్య హక్కుపత్రాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. 2024 జూన్ నెలకు వరకు జిల్లాలో 43 గ్రామ పంచాయతీల్లో సర్వే పూర్తి చేసి 4,963 మందికి ప్రాపర్టీ కార్డులను అందించారు. 2025 జనవరి నుంచి జూన్ వరకు మొదటి దశలో మరో 43 గ్రామాల్లో , జూలై నుంచి అక్టోబర్ మధ్యకాలంలో రెండో దశలో 250 గ్రామాల్లో స్వమిత్వ సర్వే పూర్తి చేసి ప్రాపర్టీ కార్డులు పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించింది. మొదటి దశలోని గ్రామాలకు సైతం ఇప్పటి వరకు ప్రాపర్టీ కార్డులు అందలేదు.

గ్రామ కంఠం స్థలాలకు ప్రాపర్టీ కార్డు

గ్రామాల్లో భవనాలు, చెరువులు, రోడ్లు, కాలువలు, ఖాళీ స్థలాలను సర్వేలో గుర్తించి హక్కులు నిర్ధారించనున్నారు. పలు గ్రామ పంచాయతీల్లో ప్రయివేటు వ్యక్తులకు సంబంధించిన భూములు గ్రామ కంఠం రికార్డుల్లో చేరాయి. రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదుర్కుంటున్నాయి. కుటుంబ ఆర్థిక అవసరాలకు ఈ భూములను విక్రయించుకోలేక పలువురు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాపర్టీ కార్డులు మంజూరయితే ఈ సమస్య తీరుతుందని పలువురు ఆశిస్తున్నారు. ఈ సర్వేతో పంచాయతీలకు సంబంధించిన ఆస్తుల విషయంలోనూ స్పష్టత రానుంద. భారీ స్థాయిలో పంచాయతీలు, ప్రభుత్వ, జిల్లా పరిషత్ స్థలాలు, చెరువులు సైతం ఆక్రమణలకు గురయ్యాయి. సర్వేలో ఆక్రమణలను గుర్తించి ఆయా ఆస్తులను సంబంధిత సంస్థలకు అప్పగిస్తారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న స్వమిత్వ సర్వే నిర్వహణలో జిల్లా యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్వమిత్వ సర్వేని వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

అవనిగడ్డలో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను పరిశీలిస్తున్న దత్తాత్రేయ, కొల్లు, తులసిరెడ్డి, మండలి

దివిసీమ ఉప్పెనలో సేవలు ఎంతో మందికి ప్రేరణ

48 ఏళ్ల సంస్మరణ సభలో దత్తాత్రేయ, కొల్లు, మధు, తులసిరెడ్డి

దివిసీమ ఉప్పెనలో సేవలు ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తాయని పలువురు వక్తలు అన్నారు. అవనిగడ్డలో బుధవారం "మానవతామూర్తులకు దివ్య వందనం - 1977 దివిసీమ ఉప్పెన 48 ఏళ్ల సంస్మరణ సభ", మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్త మెయిన్‌లో

గండిగుంట రైతు సేవా కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి మనోహర్

ప్రతి ధాన్యం గింజనూ కొంటాం

- కృష్ణాలో 7.90 లక్షల టన్నులు లక్ష్యం
- మంత్రి నాదెళ్ల మనోహర్

ప్రజాశక్తి-ఉయ్యూరు, మచిలీపట్నం అర్బన్, పామర్రు

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ అన్నారు. ఉయ్యూరులోని గండిగుంట రైతు సహాయ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి బుధవారం ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఈ నెలాఖరి నాటికి లక్ష మెట్రిక్ టన్నులు, వచ్చే నెలకు 7లక్షల 90వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నది లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. జిల్లాలో గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికి రెండు వేల శాతం ఎక్కువగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం రాష్ట్ర చరిత్రలో (మిగతా 2లో)

రైతుల ఖాతాల్లోకి 'అన్నదాత సుఖీభవ'

ఎన్‌టిఆర్ జిల్లాలో 1,18,629 మందికి, కృష్ణాలో 1,33,856 మందికి జమ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్, ఉంగుటూరు, జగ్గయ్యపేట

పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రెండో విడత నగదును ఉమ్మడి కృష్ణాజిల్లాలో బుధవారం పంపిణీ చేశారు. బాపులపాడు మండలం వీరవల్లిలో జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర, జగ్గయ్యపేటలోని బండిపాలెంలో కలెక్టర్ లక్ష్మీశ నిధులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు సుభాష్, రవీంద్ర మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.6 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆగస్టు 2వ తేదీన మొదటి విడతగా రూ.7 వేలు అందజేశామని, నేడు రెండో విడత జమ చేశామని చెప్పారు. కృష్ణాజిల్లాలో 1,33,856 మంది రైతులకు రూ.88.49 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు జమ చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. బందరు నియోజకవర్గంలో 11 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ఎకరాకు (మిగతా 2లో)



పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నగదు చెక్కులను విడుదల చేస్తున్న మంత్రి సుభాష్, కలెక్టర్ లక్ష్మీశ

మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఇంటెలిజెన్స్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ మహేష్‌చంద్ర లడ్డా పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో వరుసగా రెండు రోజులు జరిగిన ఎన్‌కౌంటర్లు, అరెస్టులపై ఆయన బుధవారం విజయవాడలో ఎస్ఐబి చీఫ్ పిహెచ్‌డి రామకృష్ణ, ఏలూరు డిఐజి అశోక్‌కుమార్, ఎన్‌టిఆర్ సిపి రాజశేఖర్‌బాబు, కృష్ణ, ఏలూరు, కాకినాడ, కోనసీమ ఎస్‌పిలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

వార్త మెయిన్‌లో

మొదటిపేజీ తరువాయి

ప్రతి ధాన్యం గింజనూ కొంటాం

ఎప్పుడూ లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 కోట్ల 52 లక్షల గోనె సంచులు సేకరించి రైతులకు అందజేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వాతావరణంలో మార్పులు ఉంటే అవసరమైతే టార్పాలిన్లు కూడా రైతులకు ఉచితంగా ఇచ్చేందుకు ఆలోచిస్తున్నట్లు చెప్పారు. రైతులు ప్రభుత్వానికే ధాన్యం అమ్మాలని విజ్ఞప్తి చేశారు. తేమ శాతం, కొలతల విషయం, మిల్లర్లు, రవాణా విషయంలో జాప్యం లేకుండా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. ధాన్యం ఎండబెట్టుకుని రైతు సహాయ కేంద్రాలకు తీసుకువచ్చి తేమ శాతం చూపించి షెడ్యూలింగ్ చేసుకుంటే ఎక్కడా ఇబ్బంది లేకుండా సేకరిస్తామన్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో వాతవరణంలో మార్పుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డికె బాలాజీ తదితరులు పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లులో ధాన్యం నాణ్యత, కొనుగోలు, రైతుల ఇబ్బందులపై స్థానిక మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన 24 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నామన్నారు. మధ్యవర్తులు, దళారీలు ఎవరైనా ధాన్యం కొంటామని వస్తే వారికి విక్రయించి నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్, ఎమ్‌డి ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పాల్గొన్నారు. పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల మండలం తాడంకి హైవేపై ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులతో మంత్రి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, పామర్రు మండల జనసేన అధ్యక్షులు గుంప గంగాధరరావు పాల్గొన్నారు.

తాడంకిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి

రైతుల ఖాతాల్లోకి 'అన్నదాత సుఖీభవ'

రూ.10 వేల చొప్పున రూ.11.42 కోట్లు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ డికె బాలాజీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గోపు సత్యనారాయణ, లంకే నారాయణ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గ్రామ సర్పంచ్ అనిత, ఉద్యాన శాఖ అధికారిణి జే జ్యోతి, ప్రకతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, తహసిల్దార్ మురళీ కిషోర్ పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండలం బండిపాలెంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం 1,18,629 మంది రైతుల ఖాతాల్లో రూ.79.72 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. వ్యవసాయ, అనుబంధ రంగాల ద్వారా మెరుగైన ఆదాయాలు రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఉద్యాన పంటలకు కూడా ప్రాధాన్యమివ్వాలని, ఈ పంటల వల్ల అధిక ఆదాయాలు పొందొచ్చన్నారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందులు వాడొద్దని, ప్రకృతి సేద్యంతో బహుళ ప్రయోజనాలున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడీ సి.భవాని పాల్గొన్నారు.

కవి సమ్మేళనం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆద్వర్యంలో ఠాగూర్ గ్రంథాలయం హాల్ లో మహిళా కవి సమ్మేళనం నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ పివి రాధిక మాట్లాడుతూ ప్రస్తుత మహిళ తన తెలివి తేటలతో అన్నిరంగాల్లో ముందు నిలుస్తుండటం అభినందనీయం అన్నారు. గ్రంథాలయ అధికారిణి కె రమాదేవి మాట్లాడుతూ ఆధునిక హంగులతో అభివృద్ధి చెందుతున్న గ్రంథాలయాలను ప్రజలు ఉపయోగించుకుని విజ్ఞానవంతులు కావాలన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయిని డాక్టర్ కావూరి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు రాజుపేటకు చెందిన రాయపూడి సత్యనారాయణ సన్నాఫ్ రాములు అను నాకు చెందిన డిగ్రీ బిఏ ప్రొవిజనల్, మార్క్స్ మెమో, మైగ్రేషన్ సర్టిఫికెట్లను జిరాక్సు తీయించుకునేందుకు ది. 6- 11- 2025వ ఇంటి నుండి తిరువూరు మెయిన్ రోడ్డుకు వెళుతుండగా సదరు ఒరిజనల్ సర్టిఫికెట్లు ఎచ్చటనో జారిపోయినవి. నేను చుట్టు పక్కల ఎంత ఎతికిననూ దొరకలేదు. సదరు ఒరిజనల్ సర్టిఫికెట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

రాయపూడి సత్యనారాయణ,
9848568390

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 197/2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer,
Vuyyuru Branch, Krishna District.
...Disputant

And

Macha Bala Raju & Others
...Opponents

Notice to Opponents 1 to 3

1. Macha Bala Raju, S/o. Subramanyam, R/o. D. No. 18-425/C, Kothapeta, Nuzvid Mandal, Krishna District.
(Opponent No. 1)
2. Dontiboyina Anjaneyulu, S/o. Parandhamaiah, R/o. D. No. 8-131-3, Katuri Road, Vuyyuru, Krishna District.
(Opponent No. 2)
3. Natta Pandu, S/o. Ratnagiri Rao, R/o. D. No. 8-131-3, Katuri Road, Vuyyuru, Krishna District.
(Opponent No. 3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 28-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ ఫ్యామిలి కోర్టు మరియు 4వ అదనపు జిల్లా కోర్టు : విజయవాడ
F.C O.P.1340/2022

Between:
కిలాని సింహచలం .... పిటిషనర్

And

కిలాని రాజేష్ .... రెస్పాండెంట్

To:
కిలాని రాజేష్ S/o పైడప్పన్న వయస్సు 35 సం॥లు డోర్ నెం.4-3/1-64, ఈద్గామహల్ వీధి, కటికల మస్తాన్ వీధి, చిట్టినగర్, విజయవాడ-1

పై నెంబరు కేసులో శ్రీ కోర్టువారు అనేక పర్యాయములు మీకు నోటిసులు పంపినను మీరు తీసుకొనక కాలయపన చేస్తూ ఉన్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పై నెంబరు కేసు ది.28/11/2025వ తేదిన వాయిదా ఉండి ఉన్నది. కావున మీరు ఆ రోజున స్వయంగా గాని, లేదా మీ న్యాయవాది గారి ద్వారా గాని పై చూపిన కోర్టునందు ఉదయం 10:30 ని॥లకు హాజరై మీ అక్షేపణలు తెలుపుకోనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

వాయిదా తేది: 28/11/2025

పతివాడ దుర్గారావు
అడ్వకేట్
సెల్ నెం.**9666277990**

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 81/2025

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Governorpeta Branch, Vijayawada.
...Disputant

And

Kota Yesupadam & Others
...Opponents

Notice to Opponent No. 4

1. Padavala Vijaya Bhaskar, S/o. Subrahmanyam, R/o. D. No. 19/338-5, Chinnapeta, Bethavolu, Gudivada, Krishna District
(Opponent No. 4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 28-11-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT TENALI
EP No. 187 of 2018
in
O.S. No. 278 of 2010

Between:
Kapil Chit Funds Pvt. Ltd Tenali Branch,
Rep. by It's Recovery Officer.
... DHR

AND

Penumudi Parisudha Rao and others
... JDRS

Notice to JDR No. 2,
Pulivarthi Srinivasa Rao, S/o. Yesu, Assistant Commandant, AP Special Protection Force, The Commandant and Additional Commandant Office, AP Special Protection Force, Bhavanipuram, Vijayawada.
(JDR No. 2)

Please take notice that the above Execution Petition had filed for Attachment of Salary for recovery of EP amount and the Hon'ble Court ordered notice to you and posted the matter to 25-11-2025 for your appearance. So you are here by requested to appear before the Hon'ble I Additional Civil Judge Court (Junior Division) at Tenali to answer the execution Petition on **25-11-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble I Additional Civil Judge (Junior Division), at Tenali)

Date of Adjournment: 25-11-2025

D. Siva Koteswara Rao,
Advocate,
Tenali

Tenali
19-11-2025

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT VIJAYAWADA
Arbitration Claim Petition No. 198/2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer,
Govedrnorpeta Branch, Vijayawada.
...Disputant

And

Bavisetty Vasu Babu & Others
...Opponents

Notice to Opponents 1 to 4 & 6

1. Kasarala Malathi, W/o. Ravinder Reddy, R/o. D. No. 18-3-28, 1st Lane, Kadeswararao Peta, Vijayawada, NTR District.
(Opponent No. 1)
2. Kasarala Ravinder Reddy, S/o. Upendra Reddy, R/o. D. No. 18-3-28, 1st Lane, Kadeswararaopeta, Vijayawada, NTR District.
(Opponent No. 2)
3. Bhavanthula Chandra Sekhar Reddy, S/o. Ramulu, R/o. H. No. 2-10-769, S.B.H Colony, Waddepally, Hanmakonda.
(Opponent No. 3)
4. Balla Shiva Prasad, S/o. Ramalingam, R/o. H. No. 5-11-1122, K.V.C. Colony, Hanumanagar, Hanmakonda.
(Opponent No. 4)
5. Muthyreddy Shyam Sunder Reddy, S/o. Damoder Reddy, R/o. H. No. 2-9-485/1, Sri Nagar Colony, N.G.O Colony Road, Hanmakonda.
(Opponent No. 6)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 28-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 196/2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer,
Vijayawada Branch, Vijayawada.
....Disputant

And

Bavisetty Vasu Babu & Others
...Opponents

Notice to Opponents 1,3,4 & 5

1. Bavisetty Vasu Babu, S/o. Sitharamaiah, R/o. D. No. 3-1-240/4, Back side Rajula Colony, Canara Bank Colony, R.R. Nagar, Vidyadharapuram, Vijayawada, NTR District.
(Opponent No. 1)
2. Maddineni Lakshmi, W/o. Mohan Rao, R/o. D. No. 3-1-229/16C, Midhila Nagar, Vidhyadharapuram, Vijayawada, NTR District.
(Opponent No. 3)
3. Vadranapu Rama Krishna, S/o. Hanumantha Rao, R/o. D. No. 31-22-2, Akkula Thataiah Street, Machavaram, Vijayawada, NTR District.
(Opponent No. 4)
4. Vutukuri Prasad Rao, S/o. Ramaiah, D. No. 68-4-13, Near E Seva, 2nd Floor, Gogineni Complex, Bandar Road, Vijayawada, Krishna District.
(Opponent No. 5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 28-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 102/2024

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Vijayawada Branch.
...Disputant

And

Munnangi Narendra Reddy & Others
....Opponents

Notice to Opponents 3 & 4

1. Myakam Ramesh, S/o. Sekharaiah, R/o. D. No. 20-6-82/B, Ramalingeswarapeta, Vijayawada, NTR District
(Opponent No. 3)
2. Anupoju Hari Krishna, S/o. Naga Raju, R/o. D. No. 5-154, Yadava Bazar, Rayanapadu, Ibrahimpatnam, NTR District.
(Opponent No. 4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 28-11-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT ::VIJAYAWADA
Arbitration Claim Petition No. 187/2024

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Vijayawada-2 Branch, Vijayawada.
...Disputant

And

Pujari Vijay Kumar & Others
....Opponents

Notice to Opponents 1 to 4

1. Pujari Vijay Kumar, S/o. Subramanyam, R/o. D. No. 14/A, Wagon Work Shop Colony, Guntupalli, Vijayawada. NTR District.
(Opponent No. 1)
2. Pujari Ramoji Gandhi, S/o. Subramanyam, R/o. D. No. 12-63-124, 11th Line, Srinivasaraopet, Guntur, Guntur, District.
(Opponent No. 2)
3. Batchu Sudhakar Rao, S/o. Shedrak, Fitter, Parcel Office, SC Railway, Vijayawada, NTR District.
(Opponent No. 3)
4. Mucharla Lakshmi Prasad, S/o. Rama Chandrudu, R/o. D. No. 18-11-24/37, Kuddus Nagar, Vijayawada, NTR District..
(Opponent No. 4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 28-11-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

IN THE COURT OF THE HON'BLE IIIrd ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B. NAGAR
I.A. No. 645 OF 2025
IN
OS No. 611 OF 2012

BETWEEN:
Smt. N. Lallitha
...Petitioner/Plaintiff

AND

M/s. Chaitanya Enterprises and others
...Respondents/Defendants

To
Ummadisingu Raghjava Chary, S/o. Venkata Seshagiri Rao, Age 37 years, Occ: Business, R/o.H.No. 10-234, Kandhikacherla Post, and Mandal, Krishna District.

Please take notice that the above named Petitioner/Plaintiff has filed Petition U/O VI Rule 17 of CPC R/W Sec. 151 of CPC Vide I.A. No.645/2025 in O.S. No.611/2012 for Amendment of Plaint and You are the Respondent No. 3 the case stands posted to 27.11.2025 for your appearance, counter and hearing in the said court at 10.30 A.M. If you fail to attend either in person or through advocate before the above said court on the said date the matter will be heard and decided in your absence, according to law.

(BY ORDER OF THE HON'BLE COURT)

P. SHARAD KUMAR
K. RAMASHANKAR
Advocate & Associates
#2-3-703/1/2, Sai Deep Apartment, Beside H.P. Petrol Bunk, Near Amberpet Mandal Office, Hyderabad-500 013.
Cell No.8790872077, 9121354712

స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తి రాష్ట్రమంతటా వ్యాపించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : స్ఫూర్తివంతంగా సాగుతున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం అభినందనీయమని స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తి రాష్ట్ర మంతట రాష్ట్రమంతట వ్యాపించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ వై.డి రామారావు అన్నారు. ఐఆర్సిసిఎస్ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ సమరంతో కలిసి బుధవారం చల్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. కృష్ణాజిల్లా ఆర్ సి ఎస్ చైర్మన్ డిఆర్కె ప్రసాద్ నివాసంలో స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమ ప్రస్థానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గ్రామంలో సుందరీకరించిన పలు ప్రదేశాలను, బజార్లను, స్వాగత ద్వారాలను చూశారు. ఈ సందర్భంగా వైడి రామారావు మాట్లాడుతూ డాక్టర్ జి ఆర్ కే ప్రసాద్,డాక్టర్ పద్మావతి దంపతులు నేత్రత్వంలో 11 సంవత్సరాల చల్లపల్లి ప్రస్థానాన్ని స్వచ్ఛ కార్యకర్తల సేవాభావాన్ని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ వై. డి.రామారావు ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్. సమరంలను డాక్టర్ పద్మావతి, ఎం సి సభ్యులు సర్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఐ ఆర్ సి ఎస్ మానేజ్ మెంట్ కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వరరావు, నడకుదురు లీల బ్రహ్మేంద్ర,మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ వంగర శేషగిరిరావు రెడ్ క్రాస్ ప్రతినిధులు ఆకురాతి హరిప్రసాద్,పెనుమూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు

చల్లపల్లి ఎస్ఐగా కెవై దాస్

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి ఎస్సైగా కె.వై.దాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్సైగా పనిచేసిన పి ఎస్ సి సుబ్రహ్మణ్యం బదిలీపై వెళ్లారు. బాధ్యత లు చేపట్టిన ఎస్ఐ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతి భద్రత రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తానని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై ఉపేక్షించేది లేదని, చట్ట విరుద్ధ పనులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అన్నదాత సుఖీభవ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-గూడూరు : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాని ఇస్తుందనిఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. గూడూరు మండలం మల్లవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించి వర్చువల్ లైవ్ ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం రైతులకు చెక్కు అందజేశారు. పెడన నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త పంచకర్ల సురేష్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసీరావ్, కత్తివెన్ను బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు, నగిడి చెన్నకేశవరావు, కునప రెడ్డి వీరబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నియోజకవర్గంలో రైతులకు రు.20.14 కోట్ల లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం అవనిగడ్డ రెవెన్యూ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రైతులకు రు. 20.14 చెక్కును ఆవిష్కరించారు. నియోజకవర్గ టిడిపి పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయి బాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, ఎంపీపీ తుంగల. సుమతి దేవి, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి పాల్గొన్నారు.

సజావుగా ధాన్యం సేకరణ చేపట్టాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-ఉంగుటూరు (బాపులపాడు) : రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా ధాన్యం సేకరణ చేపట్టాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామంలోని వీరవల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనంలో గన్నవరం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం సాంకేతిక సిబ్బందితో మాట్లాడి అందుబాటులో ఉన్న గోనె సంచులు, రవాణ వాహనాల వివరాలు అడిగి తెలుసు కున్నారు. తేమశాతం నిర్ధారించే విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తూ, రైతు సేవ కేంద్రాలు, మిల్లులో నమోదయ్యే తేమశాతానికి వ్యత్యాసాలు ఉండకూడదన్నారు. మిల్లును ఎంచుకునే అవకాశం రైతుకు ఉందని, మిల్లు సామర్థ్యం మించిపోతే వేరే మిల్లుకు పంపించాలని సూచించారు. గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, తాసిల్దార్ మురళీ కిషోర్, వీరవల్లి పిఎసిఎస్ చైర్మన్ కలపాల నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

పంట సాయం వాస్తవ సాగుదారులకు ఇవ్వాలి : పంచకర్ల

ప్రజాశక్తి-కంకిపాడు : పంట పెట్టుబడి సహాయం ఆరుగాల కష్టపడి పంటలు పండించే వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు ఇవ్వాలని కౌలు రైతుల సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. బుధవారం కంకిపాడు ఎంఎన్బి శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు పెట్టుబడి సహాయం ఇస్తామని వాగ్దానం చేసిందని, కానీ గత సంవత్సరం ఇవ్వలేదనీ, ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ముగిసినా ఇంతవరకు ఇవ్వకపోగా, ఇప్పటికే రెండు విడతలు సొంత భూమి కలిగిన వారికి మాత్రమే ఇవ్వడం దుర్మార్గమన్నారు. ప్రస్తుత రోజుల్లో వ్యవసాయం నూటికి 80 శాతం మంది కౌలు రైతులే చేస్తున్నారని, కృష్ణా జిల్లాలో రెండు లక్షల మంది పైగా కౌలు రైతులు ఉంటే వారి అందరినీ పట్టించుకోకుండా వదిలివేయటమంటే కౌలు రైతులు అంటే ఎంత చిన్న చూపో అర్థమౌతుందని అన్నారు. సమావేశం లో కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి నరేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం : డిఎంహెచ్ఓ



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కుటుంబ వ్యవస్థలో పురుషులది కీలక పాత్ర కావటంతో ఆరోగ్యంపై అవగాహన అవసరమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. పి. యుగంధర్ తెలిపారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో పురుషుల కోసం ప్రత్యేక ఒరల్ హెల్త్ చెక్-అప్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ శారీరక వ్యాయామం, సమతుల్య ఆహారపు అలవాట్లు చేసుకోవాలన్నారు. వైద్యరంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు అధిక ఒత్తిడి, దీర్ఘ పనిగంటలు, బాధ్యతాయుతమైన పనితనం కారణంగా శారీరక, మానసిక ఆరోగ్యం కాపాడుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రెగ్యులర్ హెల్త్ చెక్-అప్స్ చేయించుకోవడం, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షిం చుకోవడం, యోగా, ధ్యానం వంటి ఒత్తిడి నిర్వహణ పద్ధతులను అనుసరించాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

26న ఉద్యోగ, కార్మిక, రైతాంగ సమస్యలపై నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని ఏఐటియుసి కార్యాలయంలో ఏఐటియుసి నియోజకవర్గ సమీక్ష సమావేశం ఏఐటియుసి నాయకులు సిహెచ్ సత్యనారాయణ, గూడపాటి ప్రకాష్‌బాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.రవీంద్రనాథ్, ఎస్.వెంకటసుబ్బయ్యలు పాల్గొని కార్మిక హక్కుల సాధనకు నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. కార్మికులు, రైతుల పట్ల ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ నల్లచట్టాలను తీసుకొచ్చారన్నారు. ఉద్యోగ, కార్మిక, రైతాంగ సమస్యలు పరిష్కారానికి నవంబర్ 26వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించే నిరసన కార్యక్రమాలను ప్రతిఒక్కరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లా ఇన్చార్జ్ తాతయ్య, జిల్లా నాయకులు కొఠారి రమణ, లింగం పిలిఫ్, స్వామి, రంగరావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కెనరా బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరులో కెనరాబ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ బ్యాంక్ వ్యవస్థాపకులు అమెంబల్ సుబ్బారావు పాయ్ చిత్రపటానికి బ్రాంచి సీనియర్ మేనేజర్ వి.సౌమ్య ప్రియదర్శి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కెనరాబ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటంలో ముందు వరుసలో ఉందని కెనరాబ్యాంక్ ఉద్యోగ యూనియన్ నాయకుడు చిలుముల అభయాంజనేయ స్వామి అన్నారు. తెనంతరం ఖాతాదారులకు స్వీట్లు పంచిపెట్టారు. బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

మండల జానకీరామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మండవ జానకి రామయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-మొవ్వ : ఆంధ్రా కురియన్ మండవ జానకి రామయ్య సంస్మరణ సభ బుధవారం మొవ్వ శ్రీ మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, మిల్క్ యూనియన్ఎం.డి. కొల్లి ఈశ్వరరావు, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, మొవ్వ ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామకృష్ణ, మిల్క్ యూనియన్ డైరెక్టర్లు వేమూరి సాయి వెంకటరమణ, నగేష్, కష్ణా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ వేమూరి పరిశుద్ధరాజు, టిడిపి అధికార ప్రతినిధి మైనేని ఇందిర, జానకి రామయ్య కుమారుడు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామాభివృద్ధికి, విజయ డైరీ ద్వారా పాడి పరిశ్రమకు, విద్యాభివృద్ధికి మండవ చేసిన సేవలను వారు కొనియాడారు.

యార్లగడ్డ కుటుంబరావు కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం నడకుదురు పంచాయతీ శివారు నాదెళ్లవారిపాలెంకు చెందిన సీనియర్ సిపిఎం నాయకులు, కార్మిక నేత యార్లగడ్డ కుటుంబరావు ఇటీ వల మృతిచెందిన విషయం తెలిసిందే. కుటుంబరావు భార్య బేబీ సరోజినీ, కుమారులు గోపాల్,రవిచంద్‌లను బుధవారం మాజీ పార్లమెంట్ సభ్యులు, సిపిఎం రాష్ట్ర పూర్వపు కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై, వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, చల్లపల్లి మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, మేడేపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు నంద్యాల ప్రభు పరామర్శించి సానుభూతి తెలిపారు.

ఉప్పెన మృతులకు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : 1977 నవంబర్ 19న పెనుఉప్పెనకు మృతి చెందిన వారి జ్ఞాపకార్థం, పులిగడ్డలో నిర్మించిన పైలాన్ వద్ద పలు రాజకీయ, సేవా సంస్థలకు చెందిన నాయకులు నివాళులర్పించారు. బుధవారం వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఉప్పెన మతుల పైలాన్ వద్దకు వెళ్లి స్థూపానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రమేష్‌బాబు తనయుడు నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్, ఎంపీపీ తుంగల. సుమతి దేవి, అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి. లక్ష్మీనారాయణ, పులిగడ్డ సర్పంచ్ దాసరి. విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ. పిచ్చేశ్వరరావు నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. కె. గౌస్, జిల్లా కార్యదర్శి కాగితాల సుదర్శన్ ఆధ్వర్యంలో పైలాన్ వద్ద పూలదండలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ ఆధ్వర్యంలో పులిగడ్డలోని స్మారక స్థూపం వద్ద కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు.

యద్దనపూడి వీధిలో సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 44వ డివిజన్ యద్దనపూడి వారి వీధిలో రూ.15 లక్షల వ్యయంతో మూడు అడ్డ రోడ్లను సిసి రోడ్లుగా నిర్మాణం చేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి తెలిపారు. బుధవారం మూడు రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేషన్ ఈఈ శ్రీనివాస్, ఏఈ జనార్ధన్‌లతో కలిసి రత్నకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ 44వ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో పార్థసారథి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. రోడ్లు, సైడు డ్రైయిన్లు, కొండ ప్రాంతంలో మెట్లు వంటి పలు అభివద్ధి పనులు చేపట్టమన్నారు. కార్యక్రమంలో 44వ డివిజన్ టీడీపీ నేత మైలవరపు దుర్గారావు, కాంట్రాక్టర్ వరికుప్పల విజయ్, స్థానికులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం పశ్చిమంలోని 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి ఆధ్వర్యాన రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలను సేకరించారు. వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ వల్ల వైద్య విద్యార్థులు మెడికల్ సీట్లు కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలని, పేద ప్రజలకు ఉచిత వైద్యం కూడా అందదన్నారు. మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిలిపివేయాలని కోరుతూ వైయస్సార్ పార్టీ తరుపున పోరాటాలు చేస్తామని తెలిపారు.

దేవాలయం అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు గ్రామంలోని వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం అభివృద్ధికి మల్లెబోయిన గురునాథం, నాగ పద్మావతి దంపతుల సహకారంతో వారి స్నేహితులు పాళ్లి అప్పారావు కుమారుడు పాళ్ళి కల్యాణ శ్రీనివాసరావు, సుధా దంపతులు (అమెరికా యూఎస్ ఎ) రూ.5,25,000 విరాళంగా అందజేశారు. సంబంధిత చెక్కును బుధవారం వంశపారంపర్య ధర్మకర్త కొమరగిరి రఘురామారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు గజ్జి కష్ణమూర్తి, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాసరావు, రేగండ్ల రవికుమార్, మాజీ తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్ కర్ల వెంకటనారాయణ పాల్గొన్నారు.

బీమా గ్రామ్ ఎపిఐతో విప్లవాత్మక మార్పు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గ్రామీణ బీమా ముఖచిత్రాన్ని మార్చివేయడానికి బీమా గ్రామ్ ఎపిఐ ఒక విప్లవాత్మక మార్పుగా నిలుస్తోందని బీమా అవగాహనా కమిటీ (ఐఏసి లైఫ్) ప్రతినిధులు తెలిపారు.బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్డిఎఐ)తో ఇటీవలే ఆవిష్కరించబడిన బీమా గ్రామ్ ఎపిఐ, గ్రామీణ భారతదేశంలో బీమా కవరేజ్ డేటాను క్రమబద్ధీకరించడానికి, అధీకృతపరచడానికి రూపొందించబడిన ఒక మార్గదర్శకమైన డిజిటల్ చొరవ కార్యక్రమంగా ఉంటుందన్నారు. బీమా గ్రామ్ ఏపిఐ, గ్రామీణ గుర్తింపు కోసం ఏకీకృత, ధృవీకరించదగిన డేటాబేస్‌ను సృష్టిస్తూ తపాలా పిన్ కోడ్‌లను స్థానిక ప్రభుత్వ డైరెక్టరీ కోడ్‌లకు మ్యాప్ చేస్తుందన్నారు. మాన్యువల్ డాక్యుమెంటేషన్‌ను తగ్గించడంతో పాటుగా, ఇది గ్రామీణ వ్యాపార రిపోర్టింగ్ కచ్చితత్వం, వేగం, సమర్థతను కూడా పెంచుతుందని తెలిపారు. గ్రామీణ బీమా చేకూర్పును ముందుకు తీసుకు వెళ్లడంలోనూ, గ్రామీణ ప్రాంతాల్లో బీమా పెనవేతను లోతుచేసి కొలవడంలో బీమా గ్రామ్ ఏపిఐ ఆవిష్కరణ ఒక కీలకమైన ముందడుగు అవుతుందన్నారు. బీమా గ్రామ్ ఏపిఐ భారతదేశ జీవిత బీమా చరిత్రలో ఒక విప్లవానికి నాంది పలుకుతుందని తెలిపారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలి

- కార్పొరేటర్ బి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 50వ డివిజన్ పరిధిలోని మురుగు నీటి పారుదల వ్యవస్థను క్రమబద్ధీకరించాలని డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు నగరపాలక సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం డివిజన్ పర్యటనలో భాగంగా తన దష్టికి వచ్చిన డ్రైనేజీ సమస్యలపై స్పందిస్తూ మాట్లాడారు. కౌన్సిల్లో మంజూరైన కేటీ రోడ్ ఔట్ ఫాల్ డ్రైనేజీ పనులు, మహాత్మ గాంధీ మినీ క్లాత్ మార్కెట్ వద్ద డ్రెయిన్ నిర్మాణాలు, గొల్లపాలెం గట్టు సైడ్ డ్రైనేజీ రిపేర్ పనులు సకాలంలో పూర్తి చేయాలని విఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంజూరైన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు ప్యాచ్ వర్క్‌లు రెండు రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ పర్యటనలో విఎంసి ఏఈ మార్క్, స్థానిక పెద్దలు అప్పారావు బాబురావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. మూలపాడు గ్రామంలో పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకాన్ని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా పిఎం మోడీ, సిఎం చంద్రబాబు ప్రసంగాలను వర్చువల్‌గా తిలకించారు. రైతులతో వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. నేడు పెట్టుబడి సాయం కింద ఒక్కో రైతుకు రూ.7 వేలు రెండో విడతగా అందిస్తోందని తెలిపారు. ధాన్యం విక్రయించిన సొమ్ము కూడా 24 గంటల లోపే చెల్లిస్తోందన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయంతో పాటు యాంత్రీకరణపై దృష్టి పెట్టాలని, డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రసాయనిక ఎరువులు తగ్గించాలని, సహజ పద్ధతిలో పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి నూతలపాటి బాల కోటేశ్వరరావు (బాల), తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎంపి దంపతులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ సతీసమేతంగా బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి విచ్చేసిన శివనాథ్ దంపతులకు ఆలయ అర్చకులు, సిబ్బంది సాదర స్వాగతం పలికారు. దుర్గమ్మ దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో పండితులు వేద స్వస్తి అందజేశారు. దేవస్థానం అధికారులు అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి చిత్ర పటం, ప్రసాదాలను బహుకరించారు.

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-వీరులపాడు : పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి సర్కారు తలపెట్టిన పి4 పథకం ప్రగతి పథంలో పయనిస్తోంది. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన ఆరుగురు బంగారు కుటుంబాలకు తహశీల్దార్ పి రవికుమార్, ఎంపీడీఓ ఎస్ రూపవతిలు మహిళలకు కుట్టుమిషన్లు, విద్యార్థులకు పుస్తకాలు, బాగ్స్, బట్టలు అందజేశారు. మార్గదర్శులు మేడుకొండూరు ఫౌండేషన్ నుంచి ఒక కుట్టు మిషన్, ఇద్దరు విద్యార్థులకు అవసరమైన వస్తువులు, మేడికొండూరు హనుమంతరావు జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు ఇద్దరు మహిళలకు 2 కుట్టు మిషన్లు, ఒక విద్యార్థికి అవసరమైన వస్తువులు (స్కూల్ బాగు, పుస్తకాలు, బట్టలు) అందజేశారు.

పలుచోట్ల ఇందిరాగాంధీ జయంతి

విజయవాడ సిటీ : భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాలు విజయవాడలో ఘనంగా జరిగాయి. బుధవారం సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చలపల్లి బంగ్లా సమీపంలో ఇందిరా గాంధీ కాంశ్య విగ్రహనికి పూలమాల వేసి అ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలతోపాటు ఏఐసీసీ సభ్యులు, సిటీ ప్రెసిడెంట్ నరహరశెట్టి నరసింహరావు నివాళులు అర్పించారు. ఉక్కు మహిళాగా ప్రధాని హోదాలో ఇందిరా గాంధీ దేశ భవిష్యత్తు కోసం బ్యాంకుల జాతీయకరణ, జమిందారీ వ్యవస్థ రద్దు, హరిత విప్లవం, భూ సంస్కరణలు, అణుశక్తి అభివద్ధి, మహిళా సాధికారిత లాంటి కీలక సంస్కరణలు దేశ అభివద్ధికి నిదర్శనం నిలిచాయని గుర్తు చేశారు. గరీబి హటావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం విశేషంగా కషి చేశారని తెలిపారు. నేటి సమాజానికి ఇందిరా గాంధీ లాంటి ధీర మహిళలు అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ నేత మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఇందిరానగర్‌లో ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ దాచేపల్లి వీరభద్రరావు, బ్లాక్ వన్ అధ్యక్షులు సన్నే రామారావు, బీసీ సెల్ అధ్యక్షుడు జహంగీర్ భాష, ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సిమ్మసర్తి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు అబ్దుల్ అజీజ్, సయ్యద్ ఖాజా, పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

జిల్లా కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ ఘన నివాళులర్పించారు. దేశంలో సంస్కరణలను అమలు చేసిన ఘనత ఇందిరమ్మకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అక్కల ప్రసాద్, మాజీ మెంబర్ రాగాల రాము, పోతురాజు థామస్ పాల్, సగుర్తి సుధాకర్, యం.లింగరాజు పాల్గొన్నారు. **గంపలగూడెం:** భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు గంపలగూడెం పెనుగోలను గ్రంథాలయాల్లో జ్యోతిర్మయి, తెనాలి వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మొదటగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. **తిరువూరు :** 'ఇందిరాగాంధీ' జయంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమలేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గంజా కష్ణ మోహన్, ఉప్పలపా టి లక్ష్మీదాస్, బొడ్డు ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయంలో కూడా ఇందిరా గాంధీ జయంతిని గ్రంథాలయ అధికారిణి పద్మ పాఠకులతో కలిసి నిర్వహించారు.

దీక్షాదారులకు నిత్యాన్నదానం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : గొల్లపూడిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవి పూజా కార్యక్రమం అనంతరం అన్నదానం ట్రస్ట్ సెక్రటరీ తూనుగుంట్ల శ్రీనివాసరావు మాట్లా డుతూ.. ప్రతి యేటా కార్తీక మాసం నుంచి మకర జ్యోతి వరకు వేలాది మంది దీక్షాదారులకు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఆలయ ప్రెసిడెంట్ గెల్లి మోహన్ రావు, కేబీఎన్ కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నారాయణరావు పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి : వైసిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మొంథా తుపాను వల్ల నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల జిన్నింగ్ మిల్‌ను రైతులతో కలిసి ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు మిల్లుకు తీసుకువస్తున్న పత్తిని పరిశీలించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ తుపాను వల్ల రైతులకు నష్టం వాటిల్లిందని, సరైన ధర లేక రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్, జిల్లా రైతు విభాగ కార్యదర్శి బెదడం సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

రహదారులను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఇటీవల వరదలకు ధ్వంసమైన రహదారులు, వంతెనల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆర్ అండ్ బీ అధికారులను ఆదేవించారు. బుధవారం తిరువూరులోని తన కార్యాలయంలో అర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టెలేరుపై వంతెన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, నియోజకవర్గంలో భారీవర్షాలకు పాడైపోయిన రోడ్ల పునర్నిర్మాణం, మరమ్మత్తు పనులకు చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారులు, భవనాల శాఖ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ సిద్ధయ్య, తిరువూరు ఆర్ అండ్ బీ డీఈ రోజాకుమారి, అసిస్టెంట్ ఇంజనీర్లు అచ్చారావు, గాయత్రి పాల్గొన్నారు.

పాఠశాలకు రాని విద్యార్థులకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-మొవ్వ: ప్రభుత్వ పాఠశాలలకు దీర్ఘకాలికంగా హాజరుకాని విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించిన విద్యాశాఖ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే మొవ్వ మండలంలో కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు గైర్హాజరవుతున్న ఎనిమిది మంది విద్యార్థులను పాఠశాలకు తిరిగి రప్పించేందుకు బుధవారం ఆ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి సూచనలతో సిఆర్‌పి తాతా సమర్పణరావు, రికార్డ్ అసిస్టెంట్ జె.సురేష్ కుమార్.రెడ్డి ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

ఉపాధి కల్పనే లక్ష్యంగా పారిశ్రామికాభివృద్ధి : యార్లగడ్డ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం వీరపనేనిగూడెంలో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని రెండు పారిశ్రామిక వాడల అభివద్ధిపై దృష్టి సారించామన్నారు. వీరపనేనిగూడెం పారిశ్రామికవాడకు 47 ఎకరాలు కొత్తగా చేర్చి, 83 పరిశ్రమల ఏర్పాటుకు భూమి కేటాయించామని ఎమ్మెల్యే అన్నారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో 170 మందికి రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని, మిగిలినవారికి త్వరలోనే రిజిస్ట్రేషన్లు చేయిస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం మండల పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసీ మోహన్, గన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలడుగు నాని, గన్నవరం ఎంపిటిసి పడమట రంగారావు, టిడిపి గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు దృష్టి సారించాలని డిప్యూటీ కలెక్టర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రత్యేకాధికారి కుముదిని సింగ్ ఆదేశించారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం ఆమె ప్రజా సమస్యల పరిష్కార వేదికపై అన్ని శాఖలకు చెందిన అధికారులతో పాటు గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, సిబ్బందికి అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. తహసీల్దార్ బి.లోకరాజు, ఎంపీ డీఓ ఎండీ ఇమ్రాన్, ఎంఈఓ జి.గోపాలరావు పాల్గొన్నారు.

ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు

- మున్సిపల్ మాజీ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - గుడివాడ : ఫ్లైఓవర్ బ్రిడ్జి పనుల పేరిటి కొంతమంది అధికారులు అహంకారంగా వ్యవహరిస్తున్నారని, లంచం ఇవ్వని వారి ఆస్తులకు నష్టపరిహారం చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఆటోనగర్‌లోని శ్రీశ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్కుల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నగలాపు సురేష్‌బాబుతో కలసి మాజీ చైర్మన్ నగలాపు వెంకటేశ్వరరావు మాట్లాడారు. తాను వామపక్ష భావజాలాలను కల్గిన వ్యక్తినని, తాను కమ్యూనిస్టు పార్టీల సానుభూతి పరుడిగా ఉన్నాన్నారు. గుడివాడ ప్రజల దాహార్తిని తీర్చేందుకు సొంతంగా వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రజల మన్ననలను పొంది, ప్రజా చైర్మన్‌గా సేవ చేసిన తాను లంచం ఇవ్వలేదని ఆస్తులను ధ్వంసం చేయడం న్యాయమా అని ప్రశ్నించారు.కోర్టు స్టే ఉన్నప్పటికీ తన కుమారుడికి చెందిన బిల్డింగ్ విషయంలో ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం అందించకుండా తొలగించడం దారుణమన్నారు. ఇటీవల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ విషయంలో సమయం దాటిపోతుందని అధికారులు చెప్పడంతో తానే స్వయ ంగా బిల్డింగ్‌ను తొలగిస్తుంటే కావాలని తనను ఇబ్బంది పెట్టాలని కొంత మంది అధికారులు, పోలీసుల అండదండలతో రాజకీయం చేయడం ఎంత వరకు న్యాయమన్నారు. అంతేకాకుండా మంగళవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటనలో భాగంగా తమ బిల్డింగ్ వద్దకు రావడం జరిగిందని, ఈ నెలఖారుకల్లా బిల్డింగ్‌ను తొలగిస్తామని చెప్పడంతో ఆయన ఈవిషయంపై స్పందించి అధికారులతో ఫోనులో మాట్లాడడం కూడా జరిగిందన్నారు. అయినప్పటికి తాను బిసి వర్గానికి చెందిన వాడిని కాబట్టే ఇలా చేసారన్నారు. ఈ విషయంలో తనను ఇబ్బందులకు గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ ఛైర్మన్ నుగలాపు

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

వినతులు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ వెనిగండ్ల రాము

ప్రజాశక్తి -నందివాడ : గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శక్తి వంచన లేకుండా శ్రమిస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మండలం పుట్టగుంట సచివాలయం వద్ద బుధవారం ఎమ్మెల్యే రాము ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుండి 128 సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము అందుకున్నారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సమస్యలపై అత్యధికంగా అర్జీలు రావడంతో రెవెన్యూ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. గ్రామంలో ఆర్టీసీ బస్సులు అగడం లేదని ఫిర్యాదులు చేయడంతో, గుడివాడ డిపో అధికారులతో మాట్లాడన ఎమ్మెల్యే రాము సమస్యను పరిష్కరించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, నందివాడ తాసిల్దార్ ఎన్. గురుమూర్తి రెడ్డి పాల్గొన్నారు.

వరి ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి-పామర్రు : ధాన్యం కొనుగోలు విషయంలో సంబంధిత అధికారులు రైతులకు సహకరించేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు.స్థానిక బైపాస్ రోడ్‌లో వరి ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కోత మిషన్ల కొరత ఉందని ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేగా తెలిపారు. పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ధాన్యంను ఆరబెట్టి తేమశాతం తగ్గించుకుంటే మంచి గిట్టుబాటు ధర వస్తుందని రైతులకు సూచించారు. రైతులతో పాటు ధాన్యాన్ని గోను సంచుల్లో నింపి రైతులను ఉత్తేజపరిచారు. త్వరలో కౌలు రైతులకు కూడా రెండు తఫాలుగా 10వేల చొప్పున ప్రభుత్వ సహాయం అందించనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రచార కార్యదర్శి చాట్ల పెద రమేష్, ఎమ్మెల్యే సోదరుడు చైతన్య పాల్గొన్నారు.

పోటీల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న స్టేడియం కమిటీ సభ్యులు

30 నుంచి ఓపెన్ సైక్లోథాన్ పోటీలు : యలవర్తి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఓపెన్ సైక్లోథాన్ పోటీలు నిర్వహిస్తునట్లు స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ నెల 30వ తేదీన ఎన్టీఆర్ మెమోరియల్ ఓపెన్ సైక్లోథాన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, సైక్లోథాన్ పోటీల ప్రచార పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, టూ టౌన్ సీఐ హనీష్, తదితర ప్రముఖులతో కలిసి యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3 కేటగిరీల్లో నిర్వహించే పోటీల్లో 15 సంవత్సరాలు దాటిన వారికి 25 కిలోమీటర్లు, 15 ఏళ్ల లోపు వారికి 10 కిలోమీటర్ల మేర సైక్లోథాన్ పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు స్టేడియం కమిటీ కార్యాలయంలె తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, ఐఎంఏ నాయకులు డాక్టర్ పొట్లూరి వంశీ, నర్రా రత్నశేఖర్, వీరేంద్ర పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో దత్తాత్రేయ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, దీనదయాళపురం నిర్మాణ కర్త మర్రి శశిధర్‌రెడ్డిలు బుధవారం దర్శించుకున్నారు. వీరికి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు అందజేశారు.

వైభవంగా లక్ష బిల్వార్చన : సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారికి వివిధ రకాల పూలు , బిల్వాలు ఆకులు తో అలంకరించారు. స్వామి వారికి వివిధ రకాల పంచామతలతో అభిషేకాలు నిర్వహించారు .అనంతరం 11 మంది రిత్వికులచే లక్ష బిల్వాలతో లక్ష బిల్వార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో దేవస్థానం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

చట్టవిరుద్ధంగా దత్తత తీసుకుంటే నేరం

ప్రజాశక్తి-చల్లపల్లి : చట్టవిరుద్ధంగా పిల్లలను దత్త తీసుకుంటే నేరమని సమగ్ర శిశు సేవ పథకం ప్రాజెక్టు సూపర్వైజర్స్ సిహెచ్ ఆదిలక్ష్మి, జె.విశ్రాం తమ్మలు తెలిపారు. స్థానిక నాలుగవ వార్డులోని ఎంపీపీ పాఠశాలలో ఐసిడిఎస్ మొవ్వ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నేషనల్ అడాప్షన్ అవేర్ నెస్ ప్రోగ్రాం పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్స్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన, దత్తత తీసుకున్న మూడు నుండి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. ప్రభుత్వమే పిల్లల ను చట్టబద్ధంగా దత్తత ఇస్తుందన్నారు. దత్తతకు పిల్లలు కావలసినవారు ఆన్‌లైన్ లో missionvaastalaya wed.govt.in అనే వెబ్ సైట్‌లో నిర్దేశించిన ధ్రువ పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసి దత్తత తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. దేవిపార్వతి ఉపాధ్యాయురాలు ఝాన్సీ, భవిత పాఠశాల ఉపాధ్యాయులు గౌరీ,ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

తానా ఆధ్వర్యంలో దుప్పట్లు, క్రీడా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు (బాపులపాడు) : బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 30 లక్షల రూపాయలు విలువ చేసే స్ప్రెయిర్లు, టార్పాలిన్, పేదలకు దుప్పట్లు, క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు , కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 24 లక్షల రూపాయలతో 10 గ్రామాలకు చెందిన 800 మంది రైతులకు టార్పాలిన్ 100 మంది రైతులు పవర్ స్ప్రెయిర్లతో వాటికి సెఫ్టీ కిట్స్ అందజేశారు. చలిని తట్టుకునేందుకు 100 మంది గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు అటలు అడుకునేందుకు 2 లక్షలు రూపాయలు విలువచేసే విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. లక్ష రూపాయలతో రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన నూతన బోరును ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో తానా అధికార ప్రతినిధి కలపాల శ్రీధర్ (రాజబాబు) , ఎఎంసి చైర్మన్ గూడ వల్లి నరసింహారావు, టీడీపీ రాష్ట్ర నాయకులు గుండ పనేని ఉమావరప్రసాద్, సర్పంచ్ పిల్లా అనిత , గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎంపీటీసీ అమతపల్లి సూర్య నారాయణ, ఉప సర్పంచ్ లంక అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ చేస్తున్న మంత్రి తదితరులు

జగన్‌ను కలిసిన బడే గౌతం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం వైసీపీ యువ నాయకులు బడే గౌతం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్‌తో సమావేశం అనంతరం ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో కూడా భేటీ అయినట్లు గౌతం చెప్పారు. అవనిగడ్డ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు, రాబోయే రాజకీయ వ్యూహాలపై చర్చించినట్లు గౌతం తెలిపారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం రెడ్డిగూడెం మండల కేంద్రంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపిసిఎన్ఎఫ్) ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె సుశీల దేవి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడికి ప్రభుత్వ కార్యాలయాలు, శాఖలు, సంస్థలు తీసుకునే నిర్ణయాలు, ఖర్చులు, పనులు వివరాలు తెలుసుకునే హక్కు ఇవ్వడానికి రూపొందించిన చట్టమే సమాచార హక్కు చట్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ గంధం పుల్లయ్య, వీఆర్వో రమేష్, మాస్టర్ ట్రైనర్ సిహెచ్ రాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం వెల్లంకి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అసోసియేట్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, బహిరంగ మూత్ర విసర్జన చేయరాదని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు పరిశుభ్రంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు.

ఉపకరణాల నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించిన ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరంలో 100 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహిత విద్య సమన్వయకర్త కె నారాయణ మాట్లాడుతూ ఎంపిక చేసిన వారికి నెల రోజులలో ఉపకరణాలను అందజేస్తామన్నారు. వినికిడి లోపం, బుద్ధి మాంద్యం, మెదడు పక్షవాతం, శారీరక వైకల్యం, అంధత్వంతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించామన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల వివక్ష తగదని వారిని ప్రేమతో చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అలిమ్కో నిపుణులు ప్రియా, రితిక్ తివారి, ఆడియాలజిస్ట్ వైవి రత్నాకర్, భవిత సెంటర్ ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

బాలికల విద్యకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మైలవరం : బాలికల విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. మైలవరంలో పిఎం ఎజెఎవై నుంచి మంజూరైన రూ.3 కోట్ల నిధులతో నిర్మించనున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే వసంత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద రాష్ట్రానికి కొత్తగా హాస్టళ్లను మంజూరు చేసిందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత కాల వ్యవధిలో భవనాన్ని పూర్తి చేయాలని కోరారు.

సిసి రోడ్ల పనులు పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని విలియంపేట 14వ వార్డులో సుమారు రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతి, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, ఎన్ఎస్‌పిడిసి కెనాల్ చైర్మన్ ఏలూరి గోపాలరావు, మాజీ కౌన్సిలర్ మారేపల్లి శౌరి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనులను ప్రారంభించాలి : సిపిఎం

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం నుండి నూజివీడు వెళ్లే రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిందని వెంటనే రహదారి పనులు ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని వెలవడం గ్రామం నుండి చంద్రాల వరకు రహదారి గుంతల మయంగా ఉండటంతో ఇటీవల పలువురికి గాయాలయ్యాయని, ప్రమాదకరంగా ఉన్న రహదారి గురించి బుధవారం ఆర్అండ్‌బి ఇఇ సిద్దప్పను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా వెల్వడం రహదారిపై మోకాళ్ళ లోతు గుంతలు పడటంతో పలువురు కింద పడి గాయాలయ్యాయని, రహదారిని ప్రారంభించాలని అనేకసార్లు సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టామన్నారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు దసరా అనంతరం పనులు ప్రారంభిస్తామని తెలిపినా.. నేటికీ పనులు చేపట్టలేదన్నారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు అందించాలి

ప్రజాశక్తి-మైలవరం : దేశ స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలని స్థానిక లీలావతి గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులైన భగవాన్ బిర్సా ముండా, ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణాలర్పించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం నరుకుళ్ళపాడు గ్రామ పంచాయతీ శివారు ఓబులాపురం గ్రామానికి చెందిన నూనె రోశిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు నూనె అప్పిరెడ్డి ఆర్థిక సహాయంతో "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ "స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో బుధవారం వంద మంది వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జానలపాటి వేణుగోపాల్ రెడ్డి, నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, నరుకుళ్ళపాడు మాజీ సర్పంచ్ సుగుణరావు, సువర్ణరాజు, రూబేను, సంస్థ నిర్వాహకులు చాట్ల విజయకుమార్, డైరెక్టర్ హన్సు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని యూనియన్ బ్యాంక్‌లో సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు రాజు, శంకర్ నాయక్, యూనియన్ బ్యాంకు సిబ్బంది సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనేదే లేదని స్పష్టం చేస్తూ, వీడియోకాల్స్ ద్వారా బెదిరింపులకు భయపడవద్దని సూచించారు. ఆన్‌లైన్ పెట్టుబడుల మోసాలపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఫేస్‌బుక్, టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టా వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో వచ్చే పెట్టుబడి ప్రకటనలు నమ్మకూడదని, సరైన డీమ్యాట్ అకౌంట్ లేకుండా పెట్టుబడులు పెట్టొద్దని ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 లేదా సమీప పోలీసులను సంప్రదించాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల : సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్‌ల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నందిగామ రూరల్ సిఐ డి చవాన్ అన్నారు. స్థానిక సెంట్రల్ బ్యాంకులో కస్టమర్లకు డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎస్సై విశ్వనాధ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు..

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని మల్కాపురం నుండి ఇందుగుపల్లి వైపు ప్రవహించే మేజర్ కాలువలో తూటికాడలు, సిల్ట్ భారీగా పేరుకుపోవడం వల్ల ఆయకట్టు పరిధిలోని మల్కాపురం, ఇందుగుపల్లి, రామచంద్రాపురం వంటి గ్రామాల చివరి పొలాలకు నీరు చేరక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వెంటనే ఆయన స్పందించి నీటి సంఘం అధ్యక్షులు మేదూరి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం కాలువలో పూడికతీత పనులను ప్రారంభించారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి రాబోయే సీజన్‌కు తగినంత నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి కెనాల్ చైర్మన్ ఏలూరి గోపాలరావు, వైస్ చైర్మన్ మన్నే నారాయణరావు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని సీతారాంపురంలోని విజేత పబ్లిక్ స్కూల్‌లో ఈ నెల 14న చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని స్థానిక ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు, బహుమతులు బుధవారం ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేత స్కూల్ ప్రిన్సిపల్ కె రత్నం, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం పిఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని డాక్టర్ కెఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రవి కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవి కిషోర్ మాట్లాడుతూ పిఎం కిసాన్ సామాన్ నిధి రైతుల జీవనోపాధి మెరుగుదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు శాస్త్రవేత్తలు రవి సంసిద్ధత ప్రధాన పంటలో తెగులు, కీటకాల యాజమాన్యం, భూసార పరిరక్షణ తదితర అంశాలపై రైతులకు వివరించారు.

రోడ్డుపైనే మురుగు

ప్రజాశక్తి-వత్సవాయి : నిత్యం డ్రెయినేజీ మురికి రోడ్డుపై ప్రవహించడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని మంగొల్లు గ్రామంలోని పెద మోదుగుపల్లి వెళ్లే రహదారిలో డ్రైనేజీలు లేకపోవడంతో ఇళ్లల్లో ఉన్న మురుగు నీరు రోడ్డు మీదకు ప్రవహిస్తూ ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుంది. అంతేకాకుండా ఆ మురుగు నీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని, దోమలు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయని, రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రెయినేజీ నిర్వహణ పరిస్థితి దారుణంగా ఉన్నా, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విజయవాడ రాఘూర్ గ్రంథాలయంలో మాట్లాడుతున్న సృజన

మైలవరం : స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందుగా భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా శ్రీనివాస్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **తిరువూరు :** తిరువూరు గ్రంథాలయాల్లో మహిళా దినోత్సవాన్ని గ్రంథాలయ అధికారిణి పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు, విద్యార్థినులకు మ్యూ జికల్ చైర్స్, చదరంగం, తెలుగులో వకత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థినులకు రంగవ ల్లుల పోటీలు నిర్వహించినట్లు పద్మ తెలిపారు. **కంచికచర్ల :** కంచికచర్ల గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని, ఇందిరా గాంధీ చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయాధికారిణి వి అమరేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగవల్లులు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎంవి అలీమ్, డ్రాయింగ్ టీచర్ నీలం సర్వేశ్వర రావు, కనకారావు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట శాఖ గ్రంథాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజ్ఞాన్ హైస్కూల్, రావూస్ స్కూలు టీచర్ల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు. **నందిగామ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుధవారం నందిగామలోని గ్రంథాలయంలో ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, డస్టర్ గేమ్స్ నిర్వహించారు. ఇందిరా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు వాసవి స్టార్ క్లబ్స్ సిల్వర్ స్టార్ కెసిఐఎఫ్ నందిగామ అధ్యక్షురాలు పులిపాటి సంధ్యారాణి, పులిపాటి వెంకటేశ్వరరావు పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు, ఎలిమెంటరీ స్కూల్ టీచర్స్ శ్రీనివాసరావు, భూదయ, రమేష్ పాల్గొన్నారు. **విజయవాడ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాఘూర్ గ్రంథాలయంలో మహిళా సాధికారత మీద సదస్సు నిర్వహించారు. రావి శారద అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ సృజన పాల్గొన్నారు. గ్రంథాలయాలు దేవాలయాల కంటే గొప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె రమాదేవి, బ్రైట్ మైండ్స్ అధ్యక్షురాలు స్వాతి పూర్ణిమ, పాల్గొన్నారు

ఇందిరాగాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 109వ జయంతిని పురస్కరించుకుని కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ తండ్రి నుండి రాజకీయాలను వారసత్వంగా తీసుకున్న ఇందిరమ్మ తన పదవీకాలంలో అనేక విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపట్టి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు చిలుకోటి ప్రసాద్, మట్ట దత్తుడు, నల్లబోలు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. కె. గౌస్, జిల్లా కార్యదర్శి కాగితాల సుదర్శన్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కోడూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ పట్టణ పార్టీ అధ్యక్షులు సనక. కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం మండలంలోని దావాజిగూడెంలో ఉన్న 'స్పందన' మానసిక వికాస కేంద్రంలో మంగళవారం రియల్ ఎస్టేట్ అధినేత షేక్ ఈ సాజానీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాజానీ వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి, పుస్తకాలు, పెన్నులు స్వీట్లను పంపిణీ చేశారు.

నేటి ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల స్ఫూర్తితో భవన నిర్మాణ కార్మికులకు ఆగిపోయిన సంక్షేమ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మరో పోరాటానికి కార్మికులు సన్నద్ధం కావాలని కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కంచర్లపల్లి వేణుగోపాల రావు పేర్కొన్నారు. బుధవారం మచిలీపట్నం సిఐటియు కార్యాలయంలో ప్రాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 20వ తేదీ గురువారం అన్ని జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నా, ర్యాలీ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్నప్ప

టికీ పథకాల అమలుకు అవసరమైన నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధ పడటం లేదని ధ్వజమెత్తారు. గురువారం మచిలీ పట్నం కోనేరు సెంటర్ నుంచి రాష్ట్ర మంత్రి కొల్లు రవీం ద్ర కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని కోరారు.

ప్రశాంత్‌ను అభినందిస్తున్న స్టేడియం కమిటీ సభ్యులు

బాడీబిల్డర్ ప్రశాంత్‌కు అభినందనలు

ప్రజాశక్తి - గుడివాడ : ఎన్టీఆర్ స్టేడియం బాడీ బిల్డర్ బీరం ప్రశాత్ 65 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించడం అభినందనీయమని స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ ఎటీలో స్టేడియం క్రీడాకారుడు బీరం ప్రశాంత్ బంగారు పతకం సాధించి, త్వరలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కోచ్‌లు మారేళ్ళ వెంకటేశ్వరరావు, జంపా ఉషా, మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న దృశ్యం

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనకపర్తి శ్రీనివాసరావు అన్నారు. చల్లపల్లికి చెందిన రావి వేణుగోపాలకృష్ణ ప్రమాదంలో మరణించగా టిడిపి కార్యకర్తల సంక్షేమ పథకం ద్వారా ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు మంజూరుకాగా రావి భార్య రావి లక్ష్మికి పార్టీ నుంచి వచ్చిన లెటర్‌ను కనకపర్తి శ్రీనివాస రావు అందజేశారు. ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, ఏఎంసీ చైర్మన్ లు కొల్లూరు వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలోని ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డికె బాలాజీ బుధవారం సందర్శించి మధ్యాహ్నం భోజనం పథకం పరిశీలించారు. పాఠశాలలోని మెనూ పరిశీలించారు. ఈ క్రమంలో కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని, అదే జ్ఞానానికి పునాది అని సూచించారు. మార్కులు కోసం చదివే చదువులకన్నా భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలు చేసే జ్ఞానం కోసం పాటుపడాలన్నారు. పాఠ్యపుస్తకాల్లో చదివిన అంశాలు సొంతంగా రాయటం అలవాటు చేసుకోవాలని, అదేవిధంగా తోటి విద్యార్థులతో చర్చించడం ద్వారా సబ్జెక్ట్ ఎక్కువకాలం గుర్తుండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ ఇ సత్యకుమార్, డివైఇఓ రవికుమార్, ఎంఇఓ జె సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనిత, ఎస్ రాజశేఖర్ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మానసిక ఒత్తిడిని జయించడంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మానసిక ఒత్తిడి నుంచి ప్రతి విద్యార్థి బయటపడాలని, ఒత్తిడిని జయించడం నిరంతర సాధనతో సాధ్యమవుతుందని మాస్టర్ ట్రైనర్ గిరీషా జైన్ పేర్కొన్నారు. పింగళి వెంకయ్య ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బుధవారం మానసిక ఒత్తిడికి సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తమకు సమస్య ఎదురైనప్పుడు పరిష్కార మార్గాన్ని అన్వేషించాలని గిరీషా జైన్ సూచించారు. ఆత్మహత్యలతో పరిష్కారం లభించదని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిటికే రెడ్డి, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రత్నమంజుల, జిల్లా కేంద్ర సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి ఆశాలత, సైక్రియాటిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ నిరంజన్ కుమార్ పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని మురళీ కృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. జిల్లా ప్రభుత్వ సర్వ జన వైద్యశాల ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ జి. భానుమూర్తి కంటి పరీక్షలు చేశారు. వంద మందికి పైగా శిబిరంలో వైద్య సేవలు పొందారు. 15 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి, తదుపరి చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ నర్రా సుధారాణి, మోడ్రన్ కంటి వైద్యశాల ప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-పెడన : పెడన నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల కొరకు 33 మంది లబ్ధి దారులకు రూ. 19,22,828ల చెక్కులను పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ బుధవారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలలో రంగవల్లుల పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు, గుడ్లవల్లేరు, అంగలూరు, కౌతవరం గ్రంథాలయాల్లో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఇందిరాగాంధీ జయంతిని సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ ఫోటోకు నివాళులర్పించారు. అలాగే బాల బాలికలకు వివిధ ఆటల పోటీలను గ్రంథాలయాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ ధికారులు టి.వాణి, పి.వి.వి.పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధి జమీగొల్వేపల్లిలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి గ్రామసర్పంచ్ రాయవరపు శాంతకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి వి.నాగ సురేష్, మహిళా మండలి సభ్యులు ఉమామహేశ్వరి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పామర్రు గ్రంథాలయ శాఖలో ఇందిర చిత్రపటానికి నివాళులర్పించి విద్యార్థులకు క్విజ్, డిబేట్,రన్నింగ్ రేస్ పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వి. శ్రీలక్ష్మి,గ్రంథాలయ అధికారిని ఎం. ఝాన్సీ రాణి,రమాదేవి పాల్గొన్నారు. ప్రజాశక్తి-మొవ్వ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు, బాలికలకు రంగవల్లులు పోటీలు నిర్వహించారు. మొవ్వ తతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన 70 మంది విద్యార్థినులు పోటీలకు హాజరయ్యారు. పాఠశాల పిడి మండల మనోహరి, గ్రంథాలయ పాలకులురు తూములూరి కృష్ణకుమారి, పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు జయలక్ష్మి, ఆలీ హుస్సేన్, గొరిపర్తి గోపి పాల్గొన్నారు. పెదముత్తేవి, పెదసనగల్లు, కోసూరు, కాజ గ్రంథాలయాలలో కూడా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రజాశక్తి-ఉంగుటూరు : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆత్కూరు శాఖా గ్రంథాలయంలో బుధవారం హైస్కూల్ విద్యార్థుల కోసం వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పున్నమి దేవి, గుడూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బుజ్జి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, శ్రీనివాస రావు, గ్రంథాలయ అధికారి బి.వి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే గన్నవరం ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో బుధవారం మాజీ ప్రధాన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు అధ్యక్షతన జరిగిన సభలో మహిళా దినోత్సవ సభకు జడ్పీటీసీ సభ్యులు అన్నవరపు ఎలిజబెత్ రాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి కె నాగరాజు పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం భారత మాజీ ప్రధాని కీర్తిశేషులు ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహిళా సాధికారత దాని ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రస్తుత పరిస్థితుల్లో యువతులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాఠకురాలు మతి వెంకట నిర్మలాదేవి, డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ డి. రాజ్యలక్ష్మి గ్రంథాల అధికారి కే ప్రభ పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థి దశ నుండే పుస్తక పఠనం అలవర్చుకోవాలని దీని ద్వారా మారుతున్న ఆధునిక వైజ్ఞానిక విశేషాలు తెలుస్తాయని విశ్రాంత ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం స్థానిక సిద్ధార్థ అకాడమి, విజయవాడ వారిచే నడుస్తున్న స్థానిక ఆడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవం సందర్భంగా "గ్రంథాలయ వారోత్సవాలు" పురస్కరించుకుని పుస్తకాల ప్రాధాన్యతను తెలియజేసే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి సుధీర్ టింబర్ డిపో అధినేత డాక్టర్ నూకల సాంబశివరావు, పూర్వ విద్యార్థి ఏవిఆర్ చౌదరి, మరొక పూర్వ విద్యార్థి యు.సాంబయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివనాథ్, ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ , జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి.వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని మేడూరు, పెనుముచ్చు, గురజాడ, అగినపర్రు, పమిడిముక్కల శాఖలోని గ్రంథాలయాల్లో మహిళలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ ఉషా, పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీత, అంగన్వాడి సూపర్వైజర్ సలీం మున్నీసా, షరీఫ్, బొబ్బ లావణ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంకిపాడు : ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, మ్యూజికల్ చైర్స్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ నిర్వాహకులు రామకృష్ణ, రైల్వే సూపర్నెంట్ కే రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పామర్రు మండలంలో...

మొవ్వలో...

వెట్టిచాకిరి నిషేధ చట్టం పటిష్టంగా అమలు

- కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : వెట్టి చాకిరి నిర్మూలనకై జిల్లాస్థాయి నిఘా అండ్ పర్యవేక్షణ సంఘాన్ని (విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ) ఏర్పాటు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వెట్టి చాకిరి నిర్మూలనపై జరిగిన సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ... జిల్లాస్థాయి కమిటీకి కలెక్టర్ చైర్పర్సన్‌గా, జాయింట్ కలెక్టర్ కన్వీనర్‌గా ఉంటారని చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, పిడి డిఆర్డిఏ, పిడి డ్వామా, లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ, పోలీస్ శాఖల ప్రతినిధులు, ఇద్దరు సామాజిక కార్యకర్తలు, ఎస్సీ లేదా ఎస్టి వర్గాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని చెప్పారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కమిటీకి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. ఈ కమిటీ గ్రామాలు, పట్టణాలలో వెట్టి చాకిరి బాధితులను గుర్తించి, సంబంధిత వ్యక్తులపై చర్యలకై జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తుందని, ఆ బాధితుల పునరావాసానికి సూచనలిస్తుందని చెప్పారు. ఋణం వసూలు కోసం వేసిన కేసుల విషయంలో బాధితులకు మద్దతుగా నిలుస్తుందన్నారు. వెట్టి చాకిరి చేయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో వెట్టి చాకిరి లేకుండా చర్యలు చేపట్టాలని, వెట్టి చాకిరి నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నిఘా, పర్యవేక్షణ సంఘం నోడల్ అధికారి అండ్ కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ జి. ధనలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, డిఆర్డిఏ పిడి నాంచారారావు, డ్వామా పిడి లావణ్య కుమారి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రియాంక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డాక్టర్ కీర్తి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు ఆర్టీసీ బస్సు ప్రయాణీకుల కష్టాలు

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఆర్టీసీ బస్సులు నడిరోడ్డుపై ఆగిపోవటంలో సరికొత్త రికార్డు సృష్టిస్తున్నాయి. బుధవారం రాత్రి 7.10 గంటలకు ఎపి 03 25051 నెంబరు బస్సును బాడవ టోల్‌గేట్ వద్ద నిలిపివేసిన డ్రైవర్... ప్రయాణీకులను కిందికి దిగాలని, మరోబస్సు ఎక్కిస్తామని చెప్పారు. ప్రయాణీకులు కారణం అడిగితే టోల్‌గేట్ రుసుంగా ఫాస్ట్‌ట్రాక్ ద్వారా కట్టాల్సిన డబ్బులకు అకౌంట్లో బాలెన్స్ లేదని చెప్పారు. కండక్టర్ డబ్బులు కట్టేవీలులేదని చెప్పారు. అందువల్ల బస్సు నిలిపివేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో వెనక వచ్చిన బస్సులో ఖాళీ లేకపోవడంతో కొందరు ప్రయాణీకులు నిలబడి ప్రయాణించాల్సి వచ్చింది. బస్సుల మెయింటినెన్స్ సక్రమంగా చేయాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఒక ప్రకటనలో ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం : ఎంపి

ప్రజాశక్తి- నందిగామ : రైతుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. నందిగామలో పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం, పశువర్ధక శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులందరికి ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయడానికి, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సహం ఇవ్వడానికి సిఎం చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే దేవినేని వెంకటరమణ వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, పోతుల బాలకోటయ్య, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ డిసి చైర్మన్ కోట వీరబాబు, డిసి చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని రంగాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దారు జె.సుశీల దేవి బుధవారం ప్రారంభించారు. 24 గంటలలో ప్రభుత్వం నుండి రైతులకు డబ్బు జమవుతుందని, రైతులందరూ రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుప్పిరెడ్డి రాంబాబు రెడ్డి, నరెడ్ల బాలకృష్ణ రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, ఏఈఓ బిజిలి, పిఏసిఎస్ సెక్రెటరీ విజయ్, రైతులు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణాలు తొలగింపు

ప్రజాశక్తి-విజయవాడ :అనుమతి లేని భవన నిర్మాణాలు తొలగిస్తామని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్ అన్నారు. బుధవారం ఉదయం చీఫ్ సిటీ ప్లానర్ గారి ఆదేశాల మేరకు, కార్పొరేషన్ పరిధిలోని ఉన్న అనధికార నిర్మాణాలపై చర్యలు చేపట్టారు. ఈ ప్రక్రియలో భవానీపురం మరియు ఉడా కాలనీ లో ఉన్న అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగింపు చర్యలు తీసుకున్నారని అన్నారు.ఈ సందర్భంలో చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకోబడతాయని, వియంసిత టౌన్ ప్లానింగ్ బందం నిరంతర పరిశీలన చేపట్టి, అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగించే కార్యక్రమం కొనసాగిస్తోందని, కావున నగర ప్రజలు తమ నిర్మాణాలు అనుమతులతోనే చేపట్టవలెనని, లేనిపక్షంలో విధినిర్వహణ చర్యలు తప్పవని తెలిపారు.

డిజిటల్ లావాదేవీలను ఉపయోగించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వినియోగదారులు డిజిటల్ మార్గాలనే ఉపయోగించాలని కోరుకుంటున్న నేపథ్యంలో.. డిజిటల్ ఉపయోగం పెరిగిందని డిజిటల్ సంస్థ ప్రతినిధి ఎస్.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-కామర్స్ మాత్రం విలువ పరంగా ఆధిపత్యాన్ని కొనసాగించిందని, యుపిఐ, క్రెడిట్ కార్డులు, డిజిటల్ వాలెట్లు వంటి డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతున్న తరుణంలో వినియోగదారులు ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండడం అవసరమని తెలిపారు. అందుబాటులో ఉన్న ఆఫర్లు, డీల్స్‌ను తెలివిగా వినియోగించుకోవడం, అలాగే సురక్షితంగా, నిరంతరాయంగా చెల్లింపులు చేయడం ఎంతో కీలకమని తెలిపారు. అంతర్జాతీయ మోసాల అవగాహనా వారోత్సవం సందర్భంగా, భారతదేశంలో అతిపెద్ద క్రెడిట్ కార్డ్ సంస్థ అయిన ఎస్‌బిఐ కార్డ్, వినియోగదారులు అన్ని రకాల ఆర్థిక లావాదేవీలలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-మైలవరం : రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలాకీయ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మొరుసుమిల్లి గ్రామంలో జాయింట్ కలెక్టర్ ఇలాకీయ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతులకు లభించు ప్రయోజనాలను వివరించారు. తహశీల్దారు అబ్దుల్ దారియా, మండల అగ్రికల్చర్ అధికారి సంధ్యారాణి, సర్పంచ్ మాడపాటి రామాదేవి రైతులు హాజరయ్యారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశాన్ని రైతులు లైవ్‌గా వీక్షించి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం చంద్రగూడెం గ్రామంలోని తపస్వీ రైస్ మిల్లును సందర్శించి మిల్లులో జరుగుతున్న ధాన్యం క్రయవిక్రయాలను సమీక్షించారు. మైలవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, మైలవరం మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రతి రైతుకు చేరేలా సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు.

అవినీతి, అక్రమాల కేసుల్లో పాలక, ప్రధాన ప్రతిపక్ష నేతలు

- ప్రజా సమస్యలపై పోరాడిన నేతలపై అక్రమ కేసులు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : అవినీతి, అక్రమాల కేసుల్లో ప్రధాన ప్రతిపక్షం, అధికార పార్టీల నేతలు ఉండగా... తమ నేతలు, కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుండగా పోలీసులు పెట్టిన అక్రమ కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. అర్హులందరికీ టిడ్కో ఇళ్లు మంజూరు చేయాలని, వాటిని తక్షణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వియంసి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన పేదలకు అండగా నిలిచిన సిహెచ్.బాబూరావు, సిపిఎం నేత, కార్పొరేటర్ బోయి సత్యబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అప్పటి నగర ప్రధాన కార్యదర్శి ఎం.డేవిడ్‌పై 2019 జనవరి 21న అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో కృష్ణలంక పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేశారు. కేసులో కోర్టు వాయిదాకు బుధవారం సిహెచ్.బాబూరావుతో పాటు సత్యబాబు హాజరయ్యారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా, పేదలకు మాత్రం ఇళ్ల దక్కటం లేదని విమర్శించారు. పేదలకు ఇళ్ల ఇవ్వాలని పోరాడిన సిపిఎం నేతలను అక్రమ కేసుల్లో ఇరికించి, ఆరేళ్లుగా కోర్టుల చుట్టూ పాలక యంత్రాంగం తిప్పుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా తమపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేసి, పేదలకు టిడ్కో గృహాలను కేటాయించాలని కోరారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులకు పట్టణాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల చొప్పున స్థలం కేటాయించి, పక్కా ఇళ్ల నిర్మించాలని డిమాండ్ చేశారు. 2019లో అప్పటి టిడిపి ప్రభుత్వం పేదలకు ఇళ్ల ఇస్తామని ఆశ పెట్టి లక్షలాది రూపాయలు డిపాజిట్లు వసూలు చేసిందని, కానీ ఇళ్ల మాత్రం పూర్తి చేయలేదని విమర్శించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు మొండిచేయి చూపిందన్నారు. గృహాల పేరుతో తెచ్చిన రుణాలపై వడ్డీలు పెరిగిపోయి లబ్ధిదారులకు బ్యాంకులు నోటీసులిస్తున్నా పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలైనా విజయవాడ జక్కంపూడిలో నిలిచిపోయిన గృహాల నిర్మాణాన్ని సైతం పూర్తి చేయడంలేదన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల ఇదే పరిస్థితి నెలకొందన్నారు. గృహ నిర్మాణాల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఫలితం లేకుండా పోతోందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కూడా తమపై అనేక కేసులు పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వమూ మళ్లీ కేసులు పెడుతూనే ఉందన్నారు. టిడిపి, వైసిపి నేతలపై నమోదైన కేసులకు సంబంధించి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పెద్దపెద్ద న్యాయవాదులను రంగంలోకి దించి బెయిళ్లు తెప్పించుకుంటున్నారని, కేసులు కొట్టివేయించుకుంటున్నారని విమర్శించారు.

ఒలింపిక్స్ పతకంపై గురి

- ఆసియా ఆర్చరీ ఛాంప్ ధీరజ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో పతకం గెలిచేందుకు కఠినమైన శిక్షణ పొందుతున్నానని ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్ బంగారు పతక విజేత, ఒలింపియన్ బొమ్మదేవర ధీరజ్ తెలిపారు. ఢాకాలో తన చారిత్రాత్మక ఘనత తర్వాత విజయవాడకు తిరిగి వచ్చిన ధీరజ్ బుధవారం విజయలక్ష్మి కాలనీలోని చెరుకూరి వోల్గా-వివింసి ఆర్చరీ అకాడమీని సందర్శించారు. ఈ సందర్భంగా ధీరజ్ మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే అంతర్జాతీయ ఈవెంట్ల కోసం భారత జట్టులో తన స్థానాన్ని దక్కించుకోవడానికి కఠినమైన శిక్షణ పొందుతున్నానని తెలిపారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరగనున్న సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లపై, ఆ తర్వాత వచ్చే ఏడాది టోక్యోలో జరగనున్న ఆసియా క్రీడలకు సన్నాహాలపై తన తక్షణ దృష్టి ఉందని తెలిపారు. లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్ పతకాన్ని గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. చీఫ్ కోచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆసియా క్రీడలు, ప్రపంచ ఛాంపియన్‌షిప్, ఒలింపిక్స్‌లో ధీరజ్ పతకాలు గెలుస్తాడని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కాంపౌండ్ ఆర్చర్‌లో మరో బంగారు పతక విజేత వెన్నం జ్యోతి సురేఖను అభినందించారు. కార్యక్రమంలో ఎపి ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెవర వెంకట రామ, ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, గొట్టిపాటి ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి నోటీసులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లిలోని ఒక సచివాలయానికి మంగళవారం రాత్రి తాళాలు వేయకుండా సిబ్బంది వెళ్లిపోయిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. మంగళవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో పోలీసులు గస్తీ తిరుగుతూ సచివాలయం తలుపులు తెరచి ఉండడంతో లోనికి వెళ్లి అవాక్కయ్యారు. సచివాలయంలో ఎవరూ లేకపోవడంతో కంగుతిన్నారు. దొంగతనం జరిగిందేమో అనే అనుమానంతో ట్రాఫిక్ ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని అలెర్ట్ చేశారు. విచారణలో సిబ్బంది తాళాలు వేయకుండా వెళ్లిపోయారని తెలియడంతో కొండపల్లి మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారమిచ్చారు. ఈ కార్యాలయంపైనే సచివాలయం 2, 5, మెప్మా కార్యాలయాలు కూడా ఉన్నాయి. నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన సచివాలయ సిబ్బందిపై చర్యలకు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన సిద్ధమయ్యారు. సచివాలయ సిబ్బంది 8 మందికి, మెప్మా సిబ్బంది ముగ్గురికి కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్, సచివాలయ డైరెక్టర్లకు మున్సిపల్ కమిషనర్ సమాచారం అందించారు.

పాలీక్యాబ్ హౌస్ వైర్లకు గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ కేబుల్స్, వైర్ల తయారీదారు అయిన పాలీక్యాబ్, హౌస్-వైర్ల విభాగంలో తమ ప్రధాన ఉత్పత్తి పాలీక్యాబ్ గ్రీన్ వైర్ ప్లస్ కోసం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ-ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి ప్రతిష్టాత్మక గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్‌ను పొందిందని చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఇషీందర్ సింగ్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన, పనితీరు గల విద్యుత్ పరిష్కారాలను అందించడంలో పాలీక్యాబ్ నిబద్ధతను కలిగి ఉందన్నారు. గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ ఉత్పత్తి పర్యావరణ శ్రేష్ఠతను, దాని జీవితచక్రంలో ముడి పదార్థాల సేకరణ నుండి తయారీ, వినియోగం, పారవేయడం వరకు ధృవీకరిస్తుందన్నారు. విద్యుత్ పరిశ్రమలో గ్రీన్ ఆవిష్కరణలను ముందుకు నడిపించడంలో పాలీక్యాబ్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తుందన్నారు.